RNI: TELTEL12215

https://youtube.com/@UstudioTV
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com



WANTED

ప్రభాత సూర్యుడు

www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@UstudioTV
94940 54338



RANGAREDDY, EDITION : 01, VOLUME :162 EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 27 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 162 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 27 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## జనవరి 22న రామ్ లీలా
# విగ్రహ ప్రతిష్ట




లక్నో- ప్రభాత సూర్యుడు

విశ్వవ్యాప్తంగా కోట్లాదిమంది రామ భక్తుల చిరకాల స్వప్నం సాకారం అవుతోంది. శ్రీరామచంద్రుడి జన్మభూమి అయోధ్యలోని రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి శుభ ముహూర్తం ఖరారు అయింది. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నారు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు చంపత్ రాయ్, నృపేంద్ర మిశ్రా, మరో ఇద్దరు ప్రధాని మోదీని కలిసి.. ఆ కార్యక్రమానికి ఆహ్వానించారు. ట్రస్ట్ సభ్యుల అభ్యర్థన మేరకు, ప్రధాని మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు. వెయ్యేళ్లు అయినా సరే.. చెక్కు చెదరని.. ప్రపంచంలోనే అత్యద్భుతమైన రామమందిర నిర్మాణం జరుగుతోంది. భక్తుల

మిగతా 2లో

# తెలంగాణలో.. ఎన్నికల కోలాహలం




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోలాహలం చెలరేగింది..తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సర్వేలు కచ్చితత్వం ఉందానేది ప్రశ్నార్థకంగా మారుతోంది..ఎవిరికి వారే సర్వేలు చేయించి మాదే అధికారం అనిఊహాలోకాల్లో ఉంటున్నాయి వివిధ రాజకీయ పార్టీలు. తెలంగాణ ఎన్నికల బరిలో దాదాపు అన్ని పార్టీలు దిగుతున్నాయి. అయినా ఇప్పటి వరకు అభ్యర్థులు పూర్తి స్థాయిలో కొన్ని పార్టీలు ప్రకటింక పోవడంఅయిన ఎన్నికల ప్రచారంలో ఎవరికి వారే మాకు సీటు వస్తుందని ధీమాతో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. అధికార బీఆర్ఎస్ పార్టీ కూడా ఇంకా పూర్తిగా అభ్యర్థులను ప్రకటించలేదు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల తొలి జాబితాను మాత్రమే ప్రకటించాయి. అన్నింటికీ మించి ఈ సారి ఎన్నికలలో కింగ్ మేకర్ పాత్ర, అంత కంటే ఎక్కువ అని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ అయితే ఇంకా పోటీవిషయంలోనే స్పష్టత ఇవ్వలేదు. తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడు జైలులో ఉండటంతో పార్టీ నడిపించే నాయకులు

మిగతా 2లో

# రాహుల్, ప్రియాంకలపైనే భారం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఇప్పటికే విజయభేరి బస్సు యాత్ర తొలి విడత సక్సెస్ కాగా.. రెండో విడత యాత్రకు సిద్ధమవుతోంది. మరోసారి రాహుల్, ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనకు రానున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత,ఎంపీ రాహుల్ గాంధీ,తన సోదరి,పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తో కలిసి అక్టోబర్ 18న ములుగు జిల్లా బహిరంగ సభలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం రాహుల్ గాంధీ అక్టోబర్ 19,20 తేదీల్లో ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాలో పర్యటించారు. ఈ ప్రచారంలో భాగంగా వచ్చే నెల మొదటి వారంలో రెండో విడత బస్సు యాత్ర లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ సిద్ధమయ్యారు.ఆయన రెండో విడత బస్సు

మిగతా 2లో

# కాంగ్రెస్ నేత ఇళ్లకు కరెంట్ ఆపాలి

## ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్- ప్రభాత సూర్యుడు

రాహుల్ గాంధీ వర్సెస్ రైతన్నలు ఈ ఎలెక్షన్. రైతన్నలకు రైతుబంధు మాత్రమే ఆపలా పేదింటికి రేషన్ బియ్యం, ముసలవ్వలకు ఆసరా పెన్షన్, అక్కలకు బీడీ పెన్షన్, ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు, ఇండ్లకి, పరిశ్రమలకు 24 గంటల కరెంటు, షాదీ శాధి ముబరక్ , కళ్యాణ లక్ష్మి ఇలా అన్ని ఎన్నికల కోడ్ పేరు చెప్పి ఆపే కుట్రను కూడా చేస్తుందా రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. నాలుగు ఓట్ల కోసం ప్రజల కడుపు కొట్టె నీచమైన దుర్మార్గానికి కాంగ్రెస్ తెరలేపింది. బిఆర్ఎస్ రాజకీయ సుస్థిరత సాదించింది .. రాజకీయ సుస్థిరత లోపిస్తే మన అవకాశాలు ఎత్తుకుపోయే అవకాశం ఉంటది. బెంగుళూర్ ని ఐటి లో క్రాస్ చేశాము .. ఐటి హబ్ లు

మిగతా 2లో

## రైతులంతా ఏకమై
# కేసీఆర్‌ను ఓడించాలి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కామారెడ్డిలో కేసీఆర్‌ను ఓడిస్తే ఉచిత వైద్యం, విద్య, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని ప్రజాశాంతి వ్యవస్థాపకులు కేఏపాల్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో మాస్టర్ ప్లాన్ భూభాదిత రైతులతో కేఏపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ పార్టీకి ఓటు వేసిన కేసీఆర్‌కే ఓటు వేసినట్లవుతుందన్నారు. కులమతాలకు, రాజాకీయాలకు అతీతంగా రైతులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రైతులంతా ఏకమై కేసీఆర్‌ను ఓడించాలన్నారు. కేసీఆర్ కామారెడ్డిలో రెండు వేల ఎకరాల భూమిని కబ్జా చేయడానికి వస్తున్నారన్నారు. రైతుల కోసం ప్రాణాలని అర్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను ఓడిస్తే ఉచిత వైద్యం, విద్య, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని కేఏపాల్ హామీ ఇచ్చారు.

## 2/3 మెజార్టీతో కాంగ్రెస్
# అధికారంలోకి రాబోతుంది

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ బంధు, గృహలక్ష్మి, రైతు బంధు వంటి సంక్షేమ పథకాల చెల్లింపులు నవంబర్ 2 లోగా విడుదల చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిర్దిష్టమైన డిమాండ్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకవేళ కేసీఆర్ చెల్లింపులు వాయిదా వేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెల్లిస్తుందని హమీ ఇచ్చారు. ఇప్పుడు తీసుకుంటే రూ.10 వేల రైతు బంధు వస్తుంది.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు పెన్షన్ రూ.2 వేలు వస్తే తాము వచ్చాక రూ.4 వేలు ఇస్తామని చెప్పారు. గురువారం ఢిల్లీ లోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్కు ముందే నగదు బదిలీని పూర్తి చేయాలని ఈసీకి చెప్పామని... కానీ, సంక్షేమ పథకాలు ఆపేయాలని ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ తమపై తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని బూచిగా చూపి కేసీఆర్ చెల్లింపులు ఆపాలని చూస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ

మిగతా 2లో

## కోర్టుల్లో ఏం
# జరుగుతోంది



విజయవాడ- ప్రభాత సూర్యుడు

చంద్రబాబుకి బ్లాక్ ఫ్రైడే.. కోర్టుల్లో వరుస ఎదురుదెబ్బలుస్కీం స్కాం అవినీతి కేసులో అరెస్టైన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి శుక్రవారాలు కలిసి వస్తున్నట్టు కనిపించడం లేదు... జైలుకి వెళ్లిన నటి నుంచి ఆయనకు అన్నీ బ్లాక్ ఫ్రైడేలే.. కోర్టుల్లో వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. అటు సుప్రీంకోర్టులో.. విజయవాడలోని సీఐడీ కోర్టులోనూ తాజా శుక్రవారం ఆయనకు ఎలాంటి ఊరటా లభించలేదు. దీంతో టీడీపీ శ్రేణులు డీలా పడిపోతున్నాయి. స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో స్కాం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని ఏపీ ఏసీబీ అరెస్ట్ చేసి జైలు పాలు చేసింది... ఆయన

మిగతా 2లో

# జనవరి 22న రామ్ లీలా విగ్రహ ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

ఆశలకు.. ఆకాంక్షలకు అనుగుణంగా రామమందిర నిర్మాణం పూర్తి అయ్యింది. ఈక్రమంలోనే.. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రకటించింది. 2024 జనవరి 22న రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12:30 గంటలకు నిర్వహించబడుతుంది. దీనికి సంబంధించి అయోధ్యలో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రామ మందిర ప్రాణప్రతిష్ఠపన మహోత్సవానికి రావాలంటూ స్వయంగా ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ ఇలా రాశారు– 'జై శ్రీరామ్! ఈ రోజు భావోద్వేగాలతో నిండిన రోజు. ఇటీవల శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు నన్ను కలవడానికి నా నివాసానికి వచ్చారు. శ్రీరామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా అయోధ్యకు రావాల్సిందిగా ఆయన నన్ను ఆహ్వానించారు. ఇది రాములవారి ఆశీర్వాదంగా భావిస్తున్నాను. అంటూ ట్వీట్ ప్రధాని మోదీ చేశారు.

# రాహుల్, ప్రియాంకలపైనే భారం

(మొదటి పేజీ తరువాయి)

యాత్ర షెడ్యూల్ విడుదల కానప్పటికీ దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాలో ఆయన పర్యటించే అవకాశం ఉంది.వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ?. రాష్ట్రానికి మళ్ళీ రాహుల్ గాంధీ వస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బస్సు యాత్ర రెండో విడత ఈనెల 28 నుంచి ప్రారంభం అవుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ తెలిపారు. అయితే పార్టీ షెడ్యూల్ ను , అందులో పాల్గొనే నేతల షెడ్యూల్ ను మాత్రం ఇంకా ఖరారు చేయలేదన్నారు.తనకున్న సమాచారం మేరకు నవంబర్ మొదటి నెలలో రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ వెల్లడించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు ప్రదాన హామీలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 27,28 తేదీల్లో పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే, తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి,నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు రోజుకు రెండు నియోజికవర్గాల్లో పర్యటిస్తారన్నారు.అక్టోబర్ 31న రాష్ట్రంలో మళ్ళీ ప్రియాంక గాంధీ పర్యటిస్తారని,పాలమూరు జిల్లాలో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు మహేశ్ గౌడ్. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొల్లాపూర్ నియోజికవర్గంలో ఏర్పాటు చేయనున్న " పాలమూరు విజయ భేరి " సభలో ఆమె పాల్గొంటారని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. ఆయన ఇంకా మాట్లాడుతూ డిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం జరుగుతుందని? ఆ తర్వాత రెండో విడత అభ్యర్థల జాబితా ప్రకటించే అవకాశం ఉందన్నారు.

# కాంగ్రెస్ పై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. దీంతో ప్రధాన పార్టీలన్నీ మాటల తూటాలను పేల్చుతూ.. ప్రజాక్షేత్రంలో దూసుకెళ్తున్నాయి. ఈ తరుణంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారక రామారావు కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేయడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదంటూ పేర్కొన్నారు. 'రైతుబంధు' నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ ద్వారా విమర్శలు గుప్పించారు.ఇంటింటికీ మంచినీళ్లు, 24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో? అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా? అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ రైతులు భరించరు అంటూ కేటీఆర్ కామెంట్ చేశారు.కాంగ్రెస్ అంటేనే.. రైతు విరోధి .. అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్.. కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది.. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా. ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నారు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక 3 గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.. అంటూ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ లో రాశారు.

# కోర్టుల్లో ఏం జరుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

పేరుమోసిన లాయర్లను పెట్టుకుని బెయిల్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఏవీ ఫలించడం లేదు.. విజయవాడ సీఐడీ కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు ఎక్కడకు వెళ్లినా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి ... విచిత్రమేంటంటే ఆయన బెయిల్ కోసం పెట్టుకున్న పిటీషన్లన్నీ దాదాపు శుక్రవారం నాడే విచారణకు రావడం... రిజెక్ట్ అవ్వడం కామన్ అయిపోతోంది.

తాజాగా సైబర్‌నెట్ స్కామ్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు వేసిన పిటిషన్‌ను విచారణ అనంతరం సుప్రీం కోర్టు శుక్రవారం వాయిదా వేసింది ... చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా, ఏపీ ప్రభుత్వం తరఫున రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు... పిటిషనర్‌పై మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి.. ఒక దానికి సంబంధించిన తీర్పు రిజర్వు అయ్యింది... ఆ క్రమంలో సైబర్‌నెట్ కేసులో అరెస్ట్ చేయవద్దని ఇప్పటికే కోర్టు చెప్పింది. ఏపీ ప్రభుత్వం తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్ తన వాదనలు వినిపిస్తూ .. ఒక వ్యక్తి కస్టడీలో ఉన్నప్పుడు మళ్లీ అరెస్ట్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. చంద్రబాబు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోందని .. ఈ అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో తెలిపామని స్పష్టం చేశారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను నవంబర్ ఎనిమిదవ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది ... స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని చంద్రబాబు తరఫు లాయర్లకు గుర్తు చేసినప్పటికీ... ధర్మాసనం ఆ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన తర్వాతనే ఫైబర్‌నెట్ కేసును పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. క్వాష్ పిటిషన్‌పై తీర్పును నవంబర్ ఎనిమిదవ తేదీన వెల్లడిస్తామంది ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. అయితే ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ ఎనిమిదవ తేదీకి కాకుండా.. తొమ్మిదవ తేదీకి వాయిదా వేయాలని చంద్రబాబు లాయర్ లూథ్రా ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.

వ్యక్తిగత ఇబ్బంది రీత్యా తదుపరి విచారణను ఒక్కరోజు పొడిగించాలని కోరారు... ధర్మాసనం ఆ విజ్ఞప్తిని మన్నించి.. నవంబర్ తొమ్మిదివ తేదీనే విచారణ చేపడతామని తెలిపింది... అంతవరకు చంద్రబాబును అరెస్ట్ చేయొద్దని.. పీటీ వారెంట్‌పై యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. ఇక చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే పక్షాల వాదనలు పూర్తి అయ్యాయి సెక్షన్ 17–ఏ మీదనే వాడివేడి వాదనలు జరిగాయి ... వాదనలు ముగిసే సమయంలో చంద్రబాబు తరపు లాయర్ హరీశ్ సాల్వే మధ్యంతర బెయిల్ కోసం విజ్ఞప్తి చేశారు. కానీ, కేసులో ప్రధాన వాదనలు విన్నామని.. ఈ సమయంలో మధ్యంతర బెయిల్ ప్రస్తావన ఉండబోదని.. నేరుగా తుది తీర్పే ఇస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో తీర్పు ఎలా ఉండబోతుందా? అనే ఉత్కంఠత సర్వత్రా ఏర్పడింది. మరోవైపు ఫైబర్ నెట్ కేసు పిటిషన్‌ను వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం తాలూకు ప్రభావం శుక్రవారం సీఐడీ కోర్టులో పీటీ వారెంట్ పిటిషన్ జరిగే విచారణపై కూడా పడింది.. ఏపీ సీఐడీ చంద్రబాబును విచారించేందుకు పీటీ వారెంట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే..దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. చంద్రబాబును కోర్టులో హాజరు పర్చాలని కూడా ఆదేశించింది. కానీ, సుప్రీం కోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండడంతో.. అది వాయిదా పడుతూ వస్తోంది... ఈ క్రమంలో శుక్రవారం జరగాల్సిన విచారణ సైతం వాయిదా పడింది.. దాంతో ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును కోర్టులో హాజరుపరచాల్సి వస్తే.. మళ్లీ అరెస్ట్ చేస్తారేమోననే ఆందోళన టీడీపీ శ్రేణుల్లో కనిపిస్తోంది.

లీగల్ ములాఖత్‌ల సంఖ్య పెంచాలని చంద్రబాబు తరఫు లాయర్లు వేసిన పిటిషన్‌ను శుక్రవారం అవినీతి నిరోధక శాఖ న్యాయస్థానం కొట్టేసింది. ములాఖత్‌ల సంఖ్య పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని చంద్రబాబు లాయర్లు కోరారు. చంద్రబాబు కేసుల విచారణ వివిధ కోర్టుల్లో ఉన్నందున ములాఖత్‌ల సంఖ్య మూడుకు పెంచాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. అయితే.. అలా చేయడం సాధ్యం కాదని కోర్టు తెలిపింది. కౌంటర్ దాఖలు చేయాలంటూ ఏపీ సీఐడీని ఆదేశించింది. ాజాగా శుక్రవారం ఈ పిటిషన్ ఏసీబీ కోర్టు ముందుకు రాగా.. కోర్టు కొట్టేసింది. ప్రతివాదుల్ని చేర్చకపోవడంతో ఈ పిటిషన్ విచారణకు అర్హత లేదని తిరస్కరిస్తూ.. సరైన లీగల్ ఫార్మట్‌లో దాఖలు చేయాలంటూ చంద్రబాబు తరఫు లాయర్లకు సూచించింది ... మొత్తంగా చూస్తే అరెస్ట్ తర్వాత ప్రతి శుక్రవారం చంద్రబాబుకి బ్లాక్ ఫ్రైడేగానే మారినట్లు కనిపిస్తోంది...

# తెలంగాణలో ఎన్నికల కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

సతమతమవుతున్నారు. తెలుగుదేశం ఈ సారి పోటీ విషయంలో సారీచెప్పేస్తుందన్న వార్తలు సామాజిక మాధ్యమంలో వస్తున్నాయి.ఇక తాను ఎన్డీయే భాగస్వామినే అని చెబుతున్న పవన్ కల్యాణ్ తెలంగాణలో ఇప్పటికే 36 స్థానాలలో పోటీకి రెడీ అని ప్రకటించేశారు. బీజేపీఅయితే జనసేనను మద్దతుకే పరిమితం కావాలి..పోటీ వద్దు అని కోరుతోంది. దీనిపై జనసేనాని ఏ నిర్ణయం తీసుకున్నారో.. తీసుకుంటారో అన్న విషయంలో క్లారిటీ లేదు. మరో వైపు ఏపీలో మాత్రంజనసేనానికి తెలుగుదేశంతో పొత్తు ఖరారు చేసేశారు. సమన్వయ కమిటీ కూడా ఏర్పాటు చేసేశారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తో ఉమ్మడి సమావేశంలో పాల్గొన్నారు. మరి అదేసయోధ్య, సమన్వయం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఇరు పార్టీల మధ్యా అంటే తెలుగుదేశం, జనసేన మధ్య కొనసాగే అవకాశాలు ఉన్నాయా? ఉంటాయా అన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. అన్ని పార్టీలలోనూ అసమ్మతి రాగాలు గట్టిగా వినిపిస్తున్నాయి. జంపింగ్ లు కూడా అన్ని పార్టీలకూ తలనొప్పిగానే ఉన్నాయి. అభ్యర్థులు ఎవరు? రెబల్స్ గా ఎవరు బరిలోకి దిగుతారు? అన్నది ఇంకాక్లారిటీ రాలేదు. షర్మిల పార్టీతో పాటు, దళితుల్లో బలం ఉన్న బీఎస్పీ ఇప్పటికే రంగంలో ఉన్నట్లు ప్రకటించాయి. ఆ దిశగా బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు డా ప్రవీణ్ కుమార్ ప్రచారం ముమ్మరంగానిర్వహిస్తున్నారు.ఆ రెండు పార్టీలకూ సొంతంగా విజయం సాధించే బలం లేకున్నా.. ఏదో మేరకు కనీసం కొన్ని నియోజకవర్గాలలోనైనా గెలుపు ఓటములను ప్రభావితం చేయగలుగుతాయి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడి ఇన్ని రోజులైనా.. ఇప్పటి వరకూ పార్టీల అభ్యర్థులు, వారి బలాబలాలు, తెలుగుదుశం, జనసేనల నిర్ణయం ఏమిటి? ఒక వేళ రెండూ పొత్తు పెట్టుకునితెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో దిగితే సమీకరణాలు ఎలా ఉంటాయి? జనసేన, బీజేపీల మధ్య పొత్తు కుదిరితే సమీకరణాలు ఎలా మారుతాయి? తెలుగుదేశం ఒంటరిగా బరిలోకి దిగితే పరిస్థితి ఏమిటి?అసలు పోటీలో లేకుండా ఉంటే ఏమౌతుంది? ఇత్యాది ప్రశ్నలకు సమాధానం రాకుండానే.. తెలంగాణలో అధికారం ఈ పార్టీదే.. కాదు కాదు ఆ పార్టీదే అంటూ వెలువడుతున్న సర్వేలకు విశ్వసనీయతఏమిటి? ఎంత? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ఎన్నికల వేడి అయితే బాగా పెరిగింది కానీ.. ఏయే పార్టీలు అధికారం రేసులో ముందుంటాయి? ఏయే పార్టీలు వెనుకబడతాయి అన్నప్రశ్నలకు సమాధానం చెప్పడానికి వీలులేని పరిస్థితులు ఉన్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మూడ్ ఆఫ్ ది తెలంగాణ అన్నది ఇప్పుడే చెప్పడం తొందరపాటే అవుతుందని అంటున్నారు.గతతొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉన్న మాట వాస్తవమే అయినా.. ఆ పార్టీకి ప్రత్యామ్నాయం మేమే అని చెప్పుకుంటున్న బీజేపీ, ఈ సారి అధికారం మాదే అనివిశ్వాసం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలకు కూడా పరిస్థితులు ఏమంత అనుకూలంగా లేవని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో జాతీయ మీడియా సంస్థలు, స్థానిక సంస్థలు వెలువరిస్తున్న సర్వేలు వాస్తవపరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయని నమ్మడం కష్టమేనని చెబుతున్నారు. పార్టీలు ఇంకా పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించకుండానే.. రాష్ట్రంలో పొత్తుపొడుపులపై చర్చలు ఇంకా సాగుతుండగానేవెలువడిన సర్వేల ఫలితాలను ఎలా విశ్వసించగలమని రాజకీయవర్గాలు అంటున్నాయి. తెలంగాణలో ఈ సారి కాంగ్రెస్ అధికారం చే జిక్కించుకోవడం తథ్యమని జాతీయ మీడియా సంస్థలు చెబుతుంటే..బీజేపీ అనుకూల మీడియా మాత్రం హంగ్ తథ్యమని జోస్యం చెబుతోంది. లోక్‌పోల్ సర్వే బీఆర్ఎస్‌కు 45–51 సీట్లు కాంగ్రెస్‌కు 61–67 సీట్లు వస్తాయని పేర్కొంటే.. పోల్ బీఆర్ఎస్‌కు40–కాంగ్రెస్‌కు 64 సీట్లు, తెలంగాణ పల్స్ బీఆర్ఎస్‌కు 46–54, జన్‌మత్ సంస్థ బీఆర్ఎస్ 45–47, కాంగ్రెస్ 58–60; ఏబీపీ–సీ ఓటర్ సంస్థ బీఆర్ఎస్ 43–55, కాంగ్రెస్‌కు 54 సీట్లువస్తాయని జోస్యం చెప్పింది. ఈ సర్వేలను పరిశీలిస్తే.. ఈ సారి ఎన్నికలలో కాంగ్రెస్ బలంగా పుంజుకుందన్నది మాత్రం స్పష్టమౌతున్నది. అలాగే ఇంత కాలం బీజేపీ బలంగా చూపుకున్నది కేవలం వాపుమాత్రమేనని తేటతెల్లమౌతున్నది. తెలుగుదేశం పోటీపై స్పష్టత వచ్చిన తరువాత, అలాగే జనసేన, బీజేపీ కలిసి పోటీ చేస్తాయా? లేక తెలుగుదేశం, జనసేన పొత్తు పెట్టుకుని రంగంలోకి దిగుతాయా అనితేలిన తరువాత తెలంగాణలో రాజకీయ సమీకరణాలలో గణనీయమైన మార్పు రావడం తథ్యమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అందుకే ఇప్పుడు వెలువడిన సర్వేలలో కచ్చతత్వం ఉందని భావించడం సరికాదని అంటున్నారు. సర్వేలు ప్రజలలో నమ్మకం లేకుండా చేస్తున్నాయి..

## కేసీఆర్ చార్లెస్ శోభారాజ్ లాంటి వారు

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు: సంక్షేమ పథకాల నగదు బదిలీ ప్రక్రియను పూర్తి చేయాలని నిన్న ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. రిటైర్ అధికారులను తక్షణమే తొలగించాలని చెప్పామని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. రిటైర్ అధికారులతో నయా రాజాకార్ ఆర్మీని కేసీఆర్ నియమించుకున్నారు. కొందరు అధికారులు బీఆరెస్ ఎన్నికల నిర్వహణ టీమ్ లా పనిచేస్తున్నారు. డీజీపీ అంజనీ కుమార్ ను, స్టీఫెన్ రవీంద్రను బదిలీ చేయాలని స్పష్టంగా చెప్పాం. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని మేం చెబుతుంటే.. బీఆరెస్ మాపై విష ప్రచారానికి దిగింది. సంక్షేమ పథకాల చెల్లింపులు నవంబర్ 2 లోగా విడుదల చేయాలి. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిర్దిష్టమైన డిమాండ్. ఒకవేళ కేసీఆర్ చెల్లింపులు వాయిదా వేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెల్లిస్తుంది. కాంగ్రెస్ ను బూచిగా చూపి కేసీఆర్ చెల్లింపులు ఆపాలని చూస్తున్నారు. చార్లెస్ శోభారాజ్ లాంటి వారు.

# కాంగ్రెస్ నేత ఇళ్లకు కరెంట్ ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాయి .. ఇండస్ట్రియల్ జోన్స్ కూడా వస్తాయి. తెలంగాణ ను పట్టణీకరణ చేస్తున్నాం. కాంగ్రెస్ ఆరోపణలు చూస్తే వాళ్ళ అభద్రతా భావం కనిస్పిస్తుంది. సంక్షేమ పథకాలు ఆపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆఫీసర్లను మార్చాలని , రైతు బందు , దళిత బందు ఆపాలని కాంగ్రెస్ అంటుంది.

ఆలా అయితే కాంగ్రెస్ వాళ్ల ఇళ్లకు కరెంట్ ఆపాలి. తెలంగాణ వచ్చిన తర్వాతనే కరెంట్ వచ్చింది కదా. బిజెపి లాగ పేర్లు మార్చి పథకాలు పెట్టడం లేదు. యూపిఎస్సి తరహా జాబ్ క్యాలెండర్ అనే కాంగ్రెస్ హామీ .. ఎన్నికల హామీ మాత్రమే . కాంగ్రెస్ పాలిత రాష్ట్ర ల్లో ఎందుకు అమలు చేయడం లేదు. గాంధీ లకే గ్యారంటీ లేదు .. అధ్యక్షుడు లేకుండా హామీ ఇస్తారు ..అవి ఎలా నమ్మాలని ఆమె అన్నారు. బిసిలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్. 2010 లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బి సి లను చేర్చకుండా బిసిలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ. అరవింద్ ను కోరుట్ల లో ఓడిస్తాం . రేవంత్ కామారెడ్డికి వచ్చిన , ఈటెల గజ్వెల్ లో పోటీ చేసిన మా పార్టీకి వచ్చిన నష్టం లేదని అన్నారు.

### గాంధీలకే గ్యారంటీ లేదు

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రచారంలో ముందుంది.. ప్రతిపక్షాలు మా దరిదాపుల్లో లేరు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రాష్ట్రంలో రాజకీయ సుస్థిరత ఉంది.. అభివృద్ధి కొనసాగాలని ప్రజలు మద్దతు ఇస్తున్నారు.. ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం నడిపిస్తున్నాం.. ఎన్నికలు వస్తే 2 నెలల ముందు అభ్యర్థులను ప్రకటించాం.. దళిత బంధు ఆపాలని కాంగ్రెస్ ఫిర్యాదులు చేయడం హాస్యాస్పదం అని ఆమె పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వర్సెస్ రైతన్నలు ఈ ఎన్నికలు.. ఒక్క కేసీఆర్ ను కొట్టడానికి ఎన్ని సమీకరణాలు మారుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారు.. రైతులు, మహిళలను ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ చూస్తోంది.. మైనార్టీల ఓట్లు డివైడ్ కావడం వల్ల ప్రజలకు నష్టం.. కాంగ్రెస్ కు ఎన్నికలు ఓ ఆట.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్ గా చూస్తోంది అని ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సెంచరీ కొట్టడం ఖాయం అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రైతు బంధు అపాలని కాంగ్రెస్ రైతులకు దూరం అయ్యింది.. నిజాలు చెబుతూ ప్రచారంలో ముందున్నాం.. కాంగ్రెస్– బీజేపీ తరహాలో అబద్ధాలు చెప్పడం మాకు రాదు.. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ నిలిపి వేశాం.. కొందరు కావాలని రైతులను రెచ్చగొడుతున్నారు.. పథకాల సృష్టికర్త కేసీఆర్.. మా పథకాలు కాపీ కొట్టి కాంగ్రెస్ 6 గ్యారెంటీ లు అంటోంది అని ఆమె ఆరోపించారు. గాంధీలకు గ్యారెంటీ లేదు.. వాళ్ళ గ్యారెంటీలను ప్రజలు నమ్మరు అంటూ మండిపడింది. బీసీలకు గొడ్డలిపెట్టు కాంగ్రెస్ పార్టీ.. మాది బీసీల ప్రభుత్వం.. రాజగోపాల్ ఏ పార్టీ లో ఉన్నారో, ఆయనకు క్లారిటీ లేదు.. ఆయన మమ్మల్ని విమర్శించడం హాస్యాస్పదం అని కవిత అన్నారు.కోరుట్లలో ఎంపీ అర్వింద్ ను ఓడిస్తామని కల్వకుంట్ల కవిత అన్నారు. బీజేపీకి తెలంగాణలో స్కోప్ లేదు.. ప్రజల్లో ఆ పార్టీకి విశ్వసనీయత లేదు అంటూ పేర్కొన్నారు. కేసీఆర్ పై అమాయకత్వంతో పోటీ చేయాలనుకుంటున్నారు.. కేసీఆర్ పై ఎవరు పోటీ చేసిన ఓటమి ఖాయం.. తెలంగాణను మోసం చేసిన పార్టీ బీజేపీ, వారితో కలిసే ప్రసక్తే లేదు.. కేసీఆర్ కామరెడ్డికి రావడం ఉమ్మడి జిల్లాకు ఉపయోగం.. కామరెడ్డికి కమిట్ మెంట్ తో కేసీఆర్ వస్తున్నారని తెలిపారు. మళ్ళీ అధికారం మాదే.. వంద సీట్లతో హ్యాట్రిక్ సర్కారు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ కవిత ధీమా వ్యక్తం చేశారు. ఇతర పార్టీల మేనిఫెస్టోను కాపీ కొట్టాల్సిన అవసరం మాకు లేదు.. ఎన్నికల్లో మతకలహాలకు తావీయ వద్దు అంటూ కవిత చెప్పుకొచ్చారు.

## సంపాదకీయం

# రెండో పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ఓరేంజ్‌లో దూసుకుపోతోంది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. 2030 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కట్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో టాప్-3లో స్థానం సంపాదిస్తుందని వెల్లడించింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నివలనున్నట్లు ఎస్ అండ్ పీ సంస్థ తెలిపింది. వేగవంతమైన వృద్ధి సాధిస్తోన్న దేశాల సరసన భారత్ చేరింది. ఇప్పటికే బ్రిటన్, ఫ్రాన్స్‌లను పక్కకు నెట్టిన భారత్, 2030 కల్లా జర్మనీని దాటేయనుంది. ప్రస్తుతం 25.5 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా 18 లక్షల కోట్ల డాలర్లు, జపాన్ 4.2 లక్షల కోట్ల డాలర్లు, జర్మనీ 4 లక్షల కోట్ల డాలర్లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే. 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని హెచ్‌ఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది. హెచ్‌ఎస్‌బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది. 2022లో 3.5 లక్షల కోట్ల డాలర్లుగా భారత ఆర్థిక వ్యవస్థ ఉంది. 2030 కల్లా 7.3 లక్షల కోట్ల డాలర్లకు చేరనున్నట్లు ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కట్ ఇంటెలిజెన్స్ నివేదిక వెల్లడించింది. దీంతో జపాన్‌ను అధిగమించి ఆసియా-పసిఫిక్‌లో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ సంస్థ తెలిపింది. 2030 నాటికి 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్నెట్ సదుపాయం లభించనుంది. 2020లో 50 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదార్లతో పోలిస్తే ఇది రెట్టింపు సంఖ్య. 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచంలోనే వేగవంతమైన వృద్ధి సాధిస్తున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగనుందని ఆర్థిక శాఖ నివేదిక తెలిపింది. బలమైన దేశీయ మూలాలు, ద్రవ్యోల్బణం తగ్గొచ్చన్న అంచనాలు ఇందుకు కలిసిరావొచ్చని అంచనా వేస్తోంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు సంకేతాలు ఇవ్వడం కూడా ఇబ్బందికరమేనని అభిప్రాయపడింది.

# వేములవాడ టిక్కెట్ ఫైట్

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** తెలంగాణ భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రెండో జాబితాపై కసరత్తు కొనసాగుతోంది. తెలంగాణ ఎన్నికల కోసం 52మందితో బీజేపీ తొలి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే.. కానీ విడుదలైన మర్నాటి నుంచే అసంతృప్తులు మొదలయ్యాయి. అలకలు, కన్నీళ్లు కూడా కనిపిస్తున్నాయి. ఎవరో కాదు.. బండి సంజయ్ కూడా లిస్ట్‌పై అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఆయనకు కరీంనగర్‌లో చోటు దక్కినా, తన అనుకున్నవాళ్లకు కొన్ని టికెట్లు కూడా ఇప్పించుకోలేక పోయినట్లు సంజయ్ ఆవేదనలో ఉన్నట్లు సమాచారం. ఇక మాజీ ఎంపీ వివేక్ అయితే టికెట్ల విషయంలో ఎక్కడా తనను పరిగణనలోకి తీసుకోలేదని చిన్నబుచ్చుకున్నట్లు తెలుస్తోంది. వేములవాడలో బీజేపీ టికెట్ కోసం ఇద్దరు అభ్యర్థుల మధ్య టికెట్ కోసం కోల్డ్ వార్ కొనసాగుతోంది. మాజీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు డాక్టర్ వికాస్ మధ్య టికెట్ వార్ ఇప్పుడు హైదరాబాద్ స్టేట్ ఆఫీసుకు చేరింది. తన కుమారుడికి వేములవాడ టికెట్ ఇవ్వాలంటూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రకాష్ జవదేకర్, సునీల్ బన్సల్‌ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కలిశారు. వేములవాడ సీటు పై చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. వేములవాడ అసెంబ్లీ సీటును వికాస్ రావుకే ఇవ్వాలంటూ విద్యాసాగర్ రావు ఒత్తిడి తెస్తున్నట్లుగా సమాచారం. మరోవైపు, తుల ఉమ కోసం ఈటెల రాజేందర్ పట్టుపడుతున్నారు. ఇప్పటికే బీజేపీ కార్యాలయంలో వేములవాడ టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు తుల ఉమ. వేములవాడలో ఇప్పటికే తుల ఉమ ప్రచారం మొదలు పెట్టారు. బీజేపీ ఆశావహ అభ్యర్థిగా టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న తుల ఉమ ప్రచార కార్యక్రమానికి పోస్టర్లతో శ్రీకారం చుట్టారు. కేసీఆర్ పాలనను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలను సంధించారు. వేములవాడలో పాగా వేసే క్రమంలో 'సాలు దొర ? సెలవు దొర' అంటూ పోస్టర్లను కూడా రిలీజ్ చేశారు తుల ఉమ. వేములవాడ అభివృద్ధికి తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారుదీంతో మొదటి జాబితాలో వేములవాడ టికెట్‌ను బీజేపీ ఖరారు చేయలేదు. ఇక వికాస్ రావు కు బండి సంజయ్ మద్దతు ఇస్తుంటే? తుల ఉమకు ఈటల మద్దతు ఇస్తున్నారు.

## 2/3 మెజార్టీతో కాంగ్రెస్

# అధికారంలోకి రాబోతుంది

(మొదటిపేజీ తరువాయి)
పథకాలను ఆపాలని తాము చెప్పడం లేదని నవంబర్ 2 వ తేదీ లోపే వివిధ పథకాల లబ్ధిదారులకు చెల్లింపులు జరగాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. కాంగ్రెస్పై తప్పుడు ప్రచారం చేసినా.. బీఆర్ఎస్ ను ఓటమి నుంచి ఎవరూ కాపాడలేరని వ్యాఖ్యానించారు. మళ్లీ కేసీఆర్ మాయలో పడేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లా పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఈసీకి ఫిర్యాదు చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన వారిని పదవుల్లోకి తీసుకొచ్చి విపక్షాలపై దాడులు చేసేందుకు ఉపయోగిస్తున్నారని, అలాంటి వారిని పదవుల నుంచి తొలగించాలని ఈసీని కోరామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ కు మద్దతిస్తున్న అధికారులకు ఎన్నికల విధులు అప్పగించవద్దని కోరామన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేశామన్నారు. విశ్రాంత అధికారులకు పదవులు ఇచ్చి ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేందుకు ప్రైవేటు ఆర్మీలా వాడుకుంటున్నారని విమర్శించారు. నిజాం దగ్గర రజాకార్ల లాగా.. కేసీఆర్ వద్ద ఈ అధికారులు రజాకార్ల లా పనిచేస్తున్నారని అన్నారు. అటువంటి విశ్రాంత అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరామన్నారు. అంజనీ కుమార్ ను, స్టీఫెన్ రవీంద్రను బదిలీ చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. కీలకమైన శాఖలను కొందరు ఐఏఎస్లు 7 - 8 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. జయేశ్ రంజన్, అర్వింద్ కుమార్, సోమేశ్ కుమార్ కీలక శాఖలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కు ఎన్నికల నిధులు ఇవ్వాలని వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నారు అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయిన అంశంలో కుట్ర కోణాన్ని తెరపైకి తెచ్చి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ ఎందుకు భూమిలోకి కుంగింది? అని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్ట్ వద్ద బొగ్గు నిక్షేపాలు ఉంటాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యత లోపం ఉందన్నారు. సాయిల్ టెస్ట్ వంటి జాగ్రత్తలు పాటించలేదన్నారు. గాల్లో మేడలా మేడిగడ్డ ప్రాజెక్ట్‌ను నిర్మించారని ఆరోపించారు. మావోయిస్టులు, సంఘ విద్రోహ శక్తులు చేశారని ప్రచారం మొదలు పెట్టారని మండిపడ్డారు. ఈఎన్సీ మురళీధర్ రావు 12 ఏళ్ల క్రితం రిటైర్ అయ్యారని, కేసీఆర్ కి, మురళీధర్ రావుకి ఉన్న సంబంధమేంటని నిలదీశారు. దోచుకునేందుకు ఇలాంటి అధికారులను పెట్టుకున్నారని విమర్శించారు. ఇంత ప్రమాదం జరిగితే ఎల్అండ్ టీ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోలేదని వారిని ఎందుకు బ్లాక్ లిస్ట్ లో పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇసుక కొట్టుకు పోతే డ్యాం కుంగింది అంటే, ఎంత నాణ్యత లోపం ఉందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. క్రిమినల్ కేసులు పెట్టి విచారిస్తే తప్ప అసలు విషయం బయటకు రాదన్నారు. కేంద్రం నుంచి వచ్చిన డ్యామ్ సేఫ్టీ అధికారులు మేడిగడ్డను పరిశీలించిన తర్వాత ఇచ్చిన నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. కేంద్రానికి.. బీఆర్ఎస్ కు ఉన్న లాలూచీ ఏంటి..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రానికి ప్రొటెక్షన్ మనీ చెల్లించారు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలపై చర్యలు తీసుకోవడంలేదు అని రేవంత్ రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ కాదు.. కేసీఆర్ ప్రభుత్వం కుంగిపోయే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. హరీష్ రావు, కేటీఆర్ బిల్లా రంగా లాంటివారని.. కేసీఆర్ చార్లెస్ శోభారాజ్ లాంటి వారని ఎద్దేవా చేశారు. వాళ్లేం చేశారో చెప్పకుండా కాంగ్రెస్ పై ఎదురు దాడికి దిగుతున్నారని ఫైర్ అయ్యారు. ఈడీ, ఐటీ, సీబీఐ బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్లని ఆరోపించారు. కేసీఆర్ మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేస్తే కొడంగల్ లో పోటీకి రావాలన్నారు రేవంత్ రెడ్డి. కొడంగల్ లో పోటీ చేయాలని కేసీఆర్ ను ఆహ్వానించానని... కొడంగల్ లో పోటీకి కెసిఆర్ రాకపోతే కామారెడ్డిలో పోటీకి సిద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ ఆదేశిస్తే తానైనా, భట్టీ విక్రమార్క అయినా.. కామారెడ్డిలో కెసిఆర్ పై, సిరిల్లలో కేటీఆర్ పై పోటీకి సిద్ధమని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ లను చిత్తుగా ఓడించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఉమ్మడి ఏపీలో ప్రజలు ఎప్పుడూ హంగ్ కు అవకాశం ఇవ్వలేదని... తెలంగాణలోనూ హంగ్ ఎప్పుడూ రాలేదని.. 2/3 మెజారిటీతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎంఐఎంతో కలిసి వెళ్లే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఈ మూడు పార్టీలు చెడ్డీ గ్యాంగ్ లాంటిదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆరెస్ కలిసి పోటీ చేస్తాయి. వారి మధ్య సీట్ల పంపకాలు కూడా జరిగిపోయాయి అన్నారు. డిసెంబర్ 9న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారులకు పిర్యాదు చేయడం ప్రాసెస్ అన్నారు రేవంత్ రెడ్డి. అధికారులు తీసుకునే చర్యలను బట్టి మా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. కేసీఆర్, హరీష్, కేటీఆర్ లు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉంది . అందుకే అక్కడ ఎటువంటి దాడులు ఉండవన్నారు. ఎన్నికలు ఉండే రాష్ట్రాలకు ఈడీ, సీబీ లు ముందు వెళ్తాయన్నారు. కాంగ్రెస్ ను వీడిన నాయకులు బీజేపీ సిద్దాంతాలు నమ్మి పోలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ.. కేసీఆర్ పై చర్యలు తీసుకుంటుంది అని నమ్మి బీజేపీలోకి వెళ్లరన్నారు. అది అక్కడ సాధ్యం కాదని నమ్మి వెనక్కి వస్తున్నారని తెలిపారు. రాజ్ గోపాల్ రెడ్డి, డి.కె అరుణ, విజయశాంతి, విశ్వేశ్వర్ రెడ్డిలు సిద్దాంతాలు నమ్మి బిజెపిలో చేరలేదని స్పష్టం చేశారు. చేరే వారికి పార్టీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. బీజేపీ.. జనసేనతో పాటూ కే.ఏ.పాల్ ను కూడా కలుపుకుంటే బాగుండని వ్యంగాస్త్రం వేశారు రేవంత్ రెడ్డి.

# మీ డబ్బులు సీజ్ చేశారా..!

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో పోలీసులు చేస్తున్న వాహనాల తనిఖీలు సామాన్యులకు చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఎన్నికల్లో పంపిణీకి రాజకీయ పార్టీలు డబ్బు తరలించే అవకాశాలున్న నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ వచ్చిన నాటి నుంచి రోడ్లపై తనిఖీలను ముమ్మరం చేశారు పోలీసులు. ప్రధానంగా కార్లతో పాటు అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగమే అయినా రూ.50 వేలకు మించిన నగదు, 10 గ్రాముల కంటే ఎక్కువ బంగారం దొరికితే సీజ్ చేయడం వ్యాపారులు, సామాన్యుల నిత్య కార్యకలాపాలకు సంకటంగా మారింది. ఎవరి దగ్గరైనా రూ.50 వేలకు మించి నగదు దొరికితే పోలీసులు సీజ్ చేస్తున్నారు. అలాగే ఆ ఖరీదుకు మించి బంగారం దొరికినా వదలడం లేదు. ఆ నగదు లేక నగలకు సంబంధించిన ఆధారాలు చూపిస్తే ఓకే.. లేని పక్షంలో సీజ్ చేస్తున్నారు. అయితే అత్యవసర పనులపై డబ్బులు తీసుకెళ్లే వారికి ఇది ఇబ్బందిగా మారింది. వివాహాది శుభకార్యాలు, హాస్పిటల్ చెల్లింపులు, ఫీజులు కట్టేందుకు, గృహోపకరణాల కొనుగోలు వంటి అవసరాలకు డబ్బు తీసుకెళుతున్న సామాన్య ప్రజల వద్ద నుంచి డబ్బులు సీజ్ చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. వ్యాపారులు తమ బిజినెస్ ముగించుకుని డబ్బును ఇంటికి తీసుకెళుతున్న సందర్భాల్లోనూ పోలీసులు సీజ్ చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి డబ్బుల్లో ప్రతి రూపాయికి లెక్క ఎలా చూపించగలమని వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. ఇలా సీజ్ చేసిన సొమ్మును ఎలా విడిపించుకోవాలో అర్థం కాని పరిస్థితిలో బాధితులు పోలీస్ స్టేషన్, తహసీల్దార్ ఆఫీస్, ఎన్నికల అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కాగా డబ్బు సీజ్ చేసిన తర్వాత లెక్కలు చూపినప్పటికీ ఆ డబ్బును తిరిగి అప్పగించే విషయంలో తమకు ఎలాంటి ఆదేశాలు లేవని అధికారులు చేతులెత్తేస్తున్న తీరుతో కొందరు జిల్లా కలెక్టర్ ను సైతం కలిసి మొర పెట్టుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటికి రూ.2.40 కోట్లను అధికారులు సీజ్ చేసి స్వాధీనం చేసుకోగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ. 3.10 కోట్లను సీజ్ చేశారు. ఈ మొత్తంలో 70 శాతం సొమ్ము సాధారణ ప్రజానీకం వద్ద సీజ్ చేసిందేనని అధికారులే అనధికారికంగా ఒప్పుకోవడం గమనార్హం. అయితే సీజ్ చేసిన నగదు, బంగారం తిరిగి పొందడానికి ఎన్నికల సంఘం పలు సూచనలు చేసింది. రికవరీ చేసిన సామాన్యుల సొమ్మును తిరిగి ఇచ్చేందుకు ప్రతి జిల్లాలో గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలీసుల వాహన తనిఖీల్లో సీజ్ చేసిన నగదు, బంగారం... గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌ను సంప్రదించి సరైన ఆధారాలు సమర్పిస్తే 48 గంటల్లోనే వాటిని తిరిగిచ్చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. అయితే సీజ్ చేసిన సొత్తు విలువ రూ.10 లక్షలలోపు మాత్రమే ఉండాలని ఎన్నికల సంఘం పేర్కొంది. అంతకు మించి విలువైన నగదు, బంగారం ఉంటే ఐటీ అధికారులకు వివరాలు అందించాలని సూచించింది.

## మునుగోడులో

# నర్సయ్యగౌడ్?

**నల్గొండ- ప్రభాత సూర్యుడు:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. కొద్ది రోజులుగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేంద్రంగా సాగిన బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలు ఓ కొలిక్కి వచ్చాయి. ఆయన ఇవాళ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అదేమాదిరిగా కాంగ్రెస్ లో చేరబోతున్నట్లు కూడా ప్రకటించారు. తాను కచ్చితంగా మునుగోడు నుంచే కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానని, పార్టీ ఆదేశిస్తే.. సీఎం కేసీఆర్ పై గజ్వేల్ లో కూడా పోటీ చేయడానికి సిద్ధమని తన సంసిద్ధత ప్రకటించారు. ఇప్పుడు బీజేపీ మునుగోడులో తన అభ్యర్థి ఎవరో తేల్చుకోవాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఇప్పటికే బీసీ మంత్రం పఠిస్తోంది. తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామంటూ ప్రచారం మొదలుపెట్టింది. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో జరిగిన డ్యామేజీని రిపేరు చేసుకునే పనిలో పడింది.



మునుగోడు నియోజకవర్గం నుంచి గతంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి రెండు ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ, మునుగోడుకు అనివార్యంగా ఉపఎన్నికలను తీసుకువచ్చి, రాజగోపాల్ రెడ్డిని ప్రయోగించిన బీజేపీ ఇప్పుడు ఎటూ పాలుపోని స్థితిలో ఉంది. ఈ ఉపఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ నుంచి వచ్చి కాషాయ కండువా కప్పుకున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ను మునుగోడు నుంచి ఈ సారి బరిలోకి దింపే యోచనలో ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా 66 శాతానికి పైగా బీసీ ఓటర్లు ఉన్నారు. వీరిలో ప్రధానంగా బూర నర్సయ్య గౌడ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు రమారమి 17 శాతం మంది ఉన్నారు. దీంతో ఈ సారి మునుగోడు నుంచి బీసీ అభ్యర్థిని బరిలోకి దింపాలన్న యోచనలో ఉందంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో డాక్టర్స్ జేఏసీ నాయకుడిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముందు నుంచీ పనిచేశారు. ఆ ఉద్యమంలో ఆయన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కలిసి నడిచారు. ఈ కారణంగానే 2014 లో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన తొలి పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి లోక్ సభా నియోజకవర్గం నుంచి ఆయనను బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటికి నిలిపింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై విజయం సాధించారు. కానీ, 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి రెండో సారి పోటీ చేసినా.. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జిల్లా రాజకీయాల్లో ఆయనకు ప్రాధాన్యం లేకుండా పోయింది. జిల్లా మంత్రి జగదీష్ రెడ్డితో పొసగలేదు. మరో వైపు అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నుంచి బరిలోకి దిగే ఆలోచనలు కూడా చేశారు. కానీ, ఇంతలోనే మునుగోడుకు ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి బూర నర్సయ్య గౌడ్ కు టికెట్ కూడా వస్తుందని ప్రచారం జరిగినా, బీఆర్ఎస్ నాయత్వం మాజీ ఎమ్మెల్యే, 2018 ఎన్నికల నాటి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ఆ తర్వాత కొన్నాళ్లకే బూర నర్సయ్య గౌడ్ బీఆర్ఎస్ ను వీడి బీజేపీలో చేరిపోయారు. ఈ శాసన సభ ఎన్నికల్లో ఆయన ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. తొలి జాబితాలో ఆయనకు స్థానం దక్కలేదు. ఈలోగా మునుగోడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బయటకు వెళ్లిపోవడంతో.. మునుగోడులో ఈ సారి బీజేపీకి సరైన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్న నిశ్చిత అభిప్రాయానికి కమలనాథులు వచ్చినట్లు చెబుతున్నారు. కానీ, బూర నర్సయ్య గౌడ్ మనోభీష్టం మరో విధంగా ఉందని, ఆయన ఇబ్రహీంపట్నం అసెంబ్లీ టికెట్ ఆశించడంతో పాటు, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి లోక్ సభ స్థానం నుంచి కూడా ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగాలనుకుంటున్నారని ఆయన దగ్గరి అనుచరులు చెబుతున్నారు. దీంతో బీజేపీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని, మునుగోడు అభ్యర్థి ఎవరు అవుతారన్న సస్పెన్స్ నెలకొని ఉంది.

## నంది వనపర్తిలో బిఆర్ఎస్ పార్టీ
# కార్యాలయం ప్రారంభం



యాచారం- ప్రభాత సూర్యుడు

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో భాగంగా గురువారం నంది వనపర్తి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఉదయ శ్రీ రవీందర్ రెడ్డి ,బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిల కంటి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి సాయ శక్తులా కృషి చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ఇంటింటి ప్రచారం చేయాలని కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ఓరుగంటి రాధిక శేఖర్ , బండి ఉమారాణి అలెగ్జాండర్ , గౌర పావని శేఖర్ ,శోభ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండాపురం శ్రీశైలం, జనిగ వెంకటేష్ , గడల అనంతం, ముచ్చర్ల వెంకటరమణ, ఎంజాల యాదయ్య, ఏంజాల వెంకటేష్, సామ బాలకృష్ణ, రెడ్డమోని సత్యనారాయణ, కొండాపురం దానయ్య, కొండాపురం రాములు, కొంగరి బిక్షపతి, భీమ్లా, మూలిఆనందం , మూలి విష్ణు, పంది మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమలానికి కలిసి రాని కాలం

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు : తెలంగాణలో గెలుపు గుర్రం ఎక్కాలని ఉబలాటపడుతున్న బీజేపీలో తీవ్ర గందరగోళం కనిపిస్తోంది.. కాషాయపార్టీలోకి వలస వచ్చిన పలువురు సీనియర్ నేతలు అసంతృప్తితో రగిలిపోతూ ... పార్టీ మారే యోచనలో ఉన్నారంటున్నారు .. దానికి తగ్గట్లే సదరు సీనియర్ నేతలు ఇంటర్నల్ గా భేటీలు అవుతూ.. తెగ చర్చించేసుకుంటున్నారంట... దాంతో వారు పార్టీలో ఉంటారా? పోతారా ? అన్న చర్చ నడుస్తోంది?... అసలింతకీ టీ బీజేపీలో ఈ పరిస్థితికి కారణమేంటి? తెలంగాణలో ఎన్నికల ప్రచారం టాప్ గేర్లో నడుస్తోంది ... హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్, తెలంగాణలో ఎలాగైనా పాగా వేయాలని బీజేపీ, కాంగ్రెస్ లు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి .. ఆ క్రమంలో బీజేపీ హస్తిన పెద్దలు కూడా ఈ సారి ఎలాగైనా తెలంగాణలో అధికారం దక్కించుకోవాలని స్కెచ్ లు గీస్తున్నారు... జాతీయ నేతలంతా తెలంగాణ వైపే చూస్తుండటం అందుకు ప్రత్యక్ష నిదర్శనమని చెప్పవచ్చు ... మోడీ, అమిత్ షా లైతే తెలంగాణ నేతలకు ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేస్తూ.. స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. హస్తిన పెద్దల పట్టుదల అంతలా ఉన్నా రాష్ట్ర పార్టీలో పరిస్థితులు వారికి అంతగా అనుకూలిస్తున్నట్లు కనిపించడం లేదు ... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీ వివేక్ , విజయశాంతి కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పేరుకి బీజేపీలో ఉన్నా గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ పాటిస్తున్నారు ... సదరు సీనియర్ నేతలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు, ఈటల రాజేందర్ కు పార్టీలో ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో సమావేశమయ్యారు.. ఆ తర్వాత సీఎం కేసీఆర్ ను ఓడించేందుకు కాంగ్రెస్‌లో చేరడం సహా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని సీనియర్ నేతల బృందం ప్రకటించడంతో, అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడిన తరుణంలో తెలంగాణ బిజెపి పూర్తిగా గందరగోళంలో పడింది. ఈ సీనియర్ల బృందంలో విజయశాంతి, జి. వివేక్ వెంకటస్వామి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ సహా మరో 25 మంది బీజేపీ నేతలు ఉన్నారని.. భవిష్యత్తు కార్యచరణపై చర్చిస్తున్నారని సమాచారం... మరో మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి కూడా వారితో చర్చల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది... తాజాగా డీకే అరుణ సైతం బీజేపీపై అసంతృప్తితో తిరిగి కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుండటం విశేషం. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పార్టీకి చేటు తెస్తోందని ... ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లిపోయాయని బీజేపీ అసంతృప్తి నేతలు అంటున్నారు. కేసీఆర్‌ను ఓడించేందుకు ఏమీ చేయలేని బీజేపీలో ఏం చేస్తున్నామంటూ ప్రజలు అడుగుతున్నారని ప్రశ్నిస్తున్నారు... కొద్ది నెలల క్రితం పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రాజేందర్‌పై ఈ బృందంలోని చాలా మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తొలగించి ... ఆయన స్థానంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిని నియమించారు.నేతల్లో అసంతృప్తిని మరింత పెంచిందంట. పార్టీలోని ఒక నాయకుడు తన కోరిక తీర్చాలని హైకమాండ్‌ను బ్లాక్ మెయిల్ చేశాడు. తనకు పదవి కోసం రాష్ట్ర పార్టీలో మార్పులు చేయించాడు.. అప్పటి నుండి ఇక్కడ బిజెపి దిగజారిపోయిందని రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు... చిన్న కోమటిరెడ్డి పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు ఈటల రాజేందర్‌ను ఉద్దేశించేనంటున్నారు. బీజేపీలో కిషన్ రెడ్డి హడావిడి తర్వాత ఈటల రాజేందర్ కాస్తో కూస్తో పార్టీ కోసం పనిచేస్తున్నట్టు కనపడుతోంది. అయితే తెలంగాణ బీజేపీలో ఆయన్ను ఓ వలస నేతగానే చూస్తున్నారు నేతలు ఆయనకు అధిష్టానం పెద్ద బాధ్యత కట్టబెట్టినా, స్థానిక నాయకులు ఆ స్థాయిలో గుర్తింపునివ్వడంలేదు. ఈటల పాల్గొంటున్నకార్యక్రమాలు కూడా ప్రచారానికి నోచుకోవడంలేదు. ఎమ్మెల్యే రఘునందన్ రావు కూడా పదవి ఆశించి, ఏవేవో కామెంట్లు చేసి చివరకు సైలెంట్ అయ్యారు. మరోవైపు బీజేపీ ఫస్ట్ లిస్టులో వివేక్, డీకే అరుణ వంటి వాటి పేర్లు పేర్కొన్నలేదు. దాంతో సీనియర్లైన అసంతృప్తి నేతల పయనం ఎటో తెలంగాణలో పార్టీ పరిస్థితి ఏంటో అన్న గుబులు కాషాయశ్రేణుల్లో వ్యక్తమవుతోంది

# మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

■ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) ■ ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణాలు
■ ఇంటింటికి మంచినీరు ఇచ్చిన ఘనత ■ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దే



ఇబ్రహీంపట్నం: - ప్రభాత సూర్యుడు

గురువారం స్థానిక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 4, 5 వార్డుల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాదయాత్ర నిర్వహించి కాలనీవాసులతో ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) . బస్తీలలో ఇంటి ఇంటింటికి తిరుగుతూ ఉదయం కలిసి మున్సిపల్ లో జరిగిన అభివృద్ధి ప్రతి ఒక్క ఓటర్ని కలిసి మున్సిపల్ లో జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. ప్రతివార్డ్ ప్రతి గ్రామంలో ప్రజలందరూ బి ఆర్ఎస్ పార్టీ విజయాన్ని కోరుకుంటున్నారని వారు తెలిపారు. మున్సిపల్ అనేక సంక్షేమ పథకాలతో పాటు అనేక కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు%% యాచారం సుజాత రవీందర్, మంద సుధాకర్ , తాళ్ల మహేష్ గౌడ్, ఆకుల సురేష్, కౌన్సిలర్లు భాను జగన్, నాయకులు నీలం%జ% భాను,యాచారం, రవి మల్లేష్ యువజన నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు , వి.షబ్బీర్ ,కొండ్రు రవి ,రవి బుర్ర రమేష్ , కొండ్రు ప్రవీణ్ ,మార్కెట్ డైరెక్టర్ కిరణప్ప, బి ఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వినోద్ కుమార్ గుప్తా ,ఉపాధ్యక్షులు శివకుమార్ ,గడ్డం రాములు, వివిధ వార్డుల అధ్యక్షులు మోబిన్ రవి ,కృష్ణ, చింతపట్ల కుమార్ ,ఏదుల అశోక్ ,ప్రభు ,కె.వి.రమేష్ రాజు నీలంపాలు ,రవీందర్, వినోద్ పార్టీ శ్రేణులు నాయకులు బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో కామ్రేడ్ పాషా నరహరి వర్ధంతి వేడుకలు

■ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ■ ఎర్రజెండా ముద్దుబిడ్డలు పాషా నరహరి
■ భూ పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన చరిత్ర



యాచారం - ప్రభాత సూర్యుడు

యాచారం మండలంలోని ధర్మన్నగూడ నందివనపర్తి గ్రామలలో కామ్రేడ్ పాషా నరహరి 35వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టి జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య పాల్గొని వారు మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం ప్రాంతంలో భూస్వాములకు దోపిడీకి. దౌర్జన్యాలకు వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా అనచ పడ్డ పేద ప్రజలను ఒకటి చేసి భూస్వాముల కబంధ హస్తాల కింద వున్న వందల ఎకరాల భూములు బయటికి తీసి పెద్దఎత్తున భూపోరాటలు చేసి భూముల్లో ఎర్ర జండాలు పాతి వేలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర ఎర్ర జండ కు కామ్రేడ్ పాషా నరహరిలకు వుంది గ్రామగ్రామాన పేద ప్రజలు ఎర్రజండ. క్రిందికి వస్తున్నారు ఇది చూసి ఓర్వలేని నరహంతక కాంగ్రెస్ బీజేపీ గుండాలు పాషా నరహరిలు ఉంటే మా ఆటలు సాగవని ఎలాగైనా వారిని అంతమొందించాలని అక్టోబర్ 26 -1989 లో రాత్రి 9గంటల సమయంలో లింగంపల్లి గేటు దగ్గర ధారికి అడ్డంగా కంప వేసి అక్కడే మాటువేసి వారు స్కూటర్ మీద రాగానే కండ్లల్లో కారం చల్లి కత్తులు గొడ్డల్లతో అతి కిరాతకంగా నరికి చంపారు అనంతరం గుర్తు పట్టకుండా పెట్రోల్ పోసి తగుల పెట్టారు . మీరు మా మధ్యలో భౌతికంగా లేఖ పోవచ్చు కాని మీ ఆశయన్ని ఎవరు చంపలేరు మీరు పేద ప్రజల గుండెల్లో చిరకాలం బ్రతికే వున్నారు మీ ఆశయ సాధనలో మేము పయనిస్తాము మీరూ అందించిన ఎర్రటి జండా మా భూజనా మొస్తము జోహార్లు కామ్రేడ్ పాషా నరహరి సాధిస్తాం మీ ఆశయాలు నినదించారు . ఈ క్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సీపీఎం పార్టీ మండల నాయకులు శ్రీమన్నారాయణ సర్పంచ్ మండల భాషాయ్య ఉపసర్పంచ్ కే పాండుచారి ,శాఖ కార్య దర్శి పి రమేష్ , నంది వనపర్తి శాఖ కార్య దర్శి ఎం జంగయ్య , సీనియర్ నాయకులు ఎం రాములు ,పి సత్యనారాయణ ,ఎన్ సత్త య్య ఎం సత్తయ్య, కే భీమయ్య , రామారావు ,నవీన్ ,రామకృష్ణ ,నరసింహ, ఈశ్వరయ్య, భుగ్గరాములు శ్రీరాములు పాల్గొన్నారు.

# పాషా నరహరి 34 వర్ధంతి వేడుకలు

■ సిఐటియు మండల కన్వీనర్ బుగ్గ రాములు ■ దున్నేవానికి భూమి కావాలని ■ వెట్టి చాకిరి అంటరానితనంపై అనేక పోరాటాలు
■ గైరాన్ అసైన్మెంట్ భూములు పంచిన చరిత్ర పాషా నరహరిలదే



ఆదిభట్ల - ప్రభాత సూర్యుడు

పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలని సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు అన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఆదిభట్ల మున్సిపల్ ఆఫీస్ వద్ద పాషా, నరహరి 34వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బుగ్గరాములు మాట్లాడుతూ పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలన్నారు. దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి, అంటరానితనంపై అనేక పోరాటాలు నిర్వహిస్తు ప్రజలను చైతన్యం చేస్తున్న కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి ప్రజల మన్నలు పొందుతు అనేక గ్రామాలలో పోరంబోకు, గైరాన్, అసైన్మెంట్ భూములు పేదలకు పంచిన చరిత్ర వారికి ఉందని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శిగా పాషా పార్టీని విస్తరిస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న తరుణంలో మంచాల మండలం ఎంపీపీ ఎన్నిక సందర్భంగా చదువుకున్న యువకుడైన నరహరిని ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఎన్నికై ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తున్న వారికి ప్రజా మన్ననలను పొందుతున్న పాషా, నరహరి కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలను సహించని కాంగ్రెస్, మతోన్మాదం ఆర్ఎస్ఎస్ గుండాలు తమ ఆటలు సాగవని వీరిని మట్టు పెడితే కానీ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఆపలేమని పగటి కలలు కన్నారన్నారు. 1989 అక్టోబర్ 26న పార్టీ కార్యక్రమాన్ని ముగించుకొని రాత్రి 9 గంటలకు వారి సొంత గ్రామమైన జాపాల గ్రామానికి బయలుదేరుతూ లింగంపల్లి గేటు వద్ద దారి కాచి కత్తులు గుడ్డలతో అతి దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. పాషా నరహరి హత్య చేసినంత మాత్రాన కమ్యూనిస్టు పార్టీ అంతమవుతుందనుకున్నారు. వారు మరణించి నేటికి 34 సంవత్సరాలు గడుస్తున్న వారి పోరాట స్ఫూర్తితో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నాయకత్వానా అనేక పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా పోరాటాలే కామ్రేడ్ పాషా,నరహరి నిజమైన నివాళులు అని అన్నారు. ఆనాడు వారు పంచిన భూములు నేటి పాలకులు కంపెనీల పేరు మీద వేల ఎకరాలను అడ్డికి పావుశేరు ఇచ్చి తీసుకున్న భూములు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు తులసిగారి నరసింహ, సిపిఎం సీనియర్ నాయకులు పెంటయ్య, రంజిత్ కుమార్, కార్మికులు జయమ్మ, భూదేవి, సుజాత, జయమ్మ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం నియమ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

**మంథని- ప్రభాత సూర్యుడు:** తెలంగాణలో రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మంథని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో అక్రమంగా జరిపే గుడుంబా, మద్యం నియమ నిబంధనలలో భాగంగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మంథని ఎక్సైజ్ కార్యాలయంలో మాట్లాడుతూ మంథని డివిజన్ పరిధిలోని ముత్తారం,మంథని, రామగిరి,కమాన్పూర్, మండలాలలో ఎవరైనా అనాధికారికంగా బెల్లం, గుడుంబా,గంజాయి, రవాణా చేసిన బెల్ట్ షాపులు నడిపిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మంథని డివిజన్ పరిధిలోని షాపులతోపాటు బార్ అండ్ రెస్టారెంట్ పై ఎన్నికల నియమ నిబంధనలలో భాగంగా చట్టపరంగా నిబంధనలను విధించడం జరిగిందన్నారు.మద్యం షాపుల నిర్వాహకులు షాపులను ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు షాపులు నడుప వలనని,ఆర్‌బి1,ఆర్‌బి2 రిజిస్టర్లు సరుకుకు సంబంధించినవి ఎప్పటికప్పుడు వ్రాసి ఉంచవలనని ఆయన తెలిపారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు పై అధికారుల ఆదేశాల మేరకు వారి పర్యవేక్షణలో గుడుంబా స్థావరాలు,బెల్ట్ షాపులపై విస్తృతదాడులు చేయడం జరుగుతుందన్నారు. పూర్తిగా గ్రామాల్లో గుడుంబా నిర్మూలన చేయడం జరిగిందని, ఎక్కడైనా గుడుంబా తయారి,అమ్మకం లేదా సరఫరా జరిగినచో తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.మంథని పోలీస్ శాఖ సహకారంతో దాడులు చేయడం జరుగుతుందన్నారు. అక్రమంగా గంజాయి సరఫరా కలిగి ఉన్న వ్యక్తులపై తగు సమాచారముతో దాడులు జరిపి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీల వారికి మద్యం దుకాణాల యజమానులు చిట్టీల రూపంలో మద్యం బాటిళ్లు సరఫరా చేస్తున్నారనే సమాచారం తమ వద్ద ఉందన్నారు. డివిజన్ పరిధిలోని గ్రామాల్లో గుడుంబా,బెల్టు షాపుల్లో అక్రమ మద్యం దుకాణాలపై నిఘా ఉంచడం జరిగిందన్నారు. మద్యంపై నిఘ పెట్టి తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.అక్రమ మద్యం దుకాణాలు,గంజాయిపై ప్రజలు సమాచారం అందించినట్లయితే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని,తమ ఫోన్ నెంబర్ లకు సీఐ 8712658820, ఎస్సై నెంబర్ 8019536636 లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. 2023 జూన్ నుంచి ఈ నెల వరకు 138 కేసులు నమోదు చేశామని,అందులో 70 బైండోవర్లు,72 మందిపై కేసులు నమోదు చేసమన్నారు.ఎక్సైజ్ శాఖ జరిపిన దాడుల్లో అక్రమంగా దొరికిన గుడుంబా,బెల్లంపానకం, బెల్లం,పట్టిక,మద్యం, బాటిల్లు,10 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటోను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని రిమాండ్ చేశామన్నారు.21 సంవత్సరాలు లోపు వ్యక్తులకు మద్యం విక్రయించరాదని, దుకాణాల్లో ఎలాంటి కల్తీ జరిగిన చట్టప్రకారం కేసులు నమోదు చేసి షాపులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ఆయన వెంట ఎస్సై సాయి, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థినిలకు అవగాహన సదస్సు



**జగిత్యాల- ప్రభాత సూర్యుడు:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో జగిత్యాల షీ టీం, ఏహెచ్టీయూ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్, నేచర్ అఫ్ హరాస్మెంట్, హౌ టూ అప్రోచ్ షీ టీం, ఉమెన్ ట్రాకింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, చైల్డ్ మ్యారేజ్, డయల్ హండ్రెడ్ ఇన్ ఎమర్జెన్సీ, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ వెంకటేశ్వర్లు,మహిళా కానిస్టేబుల్స్ మంజుల, సౌజన్య,పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పార్టీ మారే ప్రసక్తే లేదు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ


**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** మీడియా లో తాను కాంగ్రెస్ పార్టీ లో చేరుతునట్లు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ లో చేరే ప్రసక్తి లేదని, కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారు. బిజెపి జాతీయ నాయకత్వం తనను గుర్తించి జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చింది. మోడీ నాయకత్వంలో పని చేయడానికి అదృష్టం ఉండాలి. కనీసం తన స్పందన తీసుకోకుండా వార్త కథనాలు రాయడం సరైంది కాదు . తన రాజకీయ భవిష్యత్ నిర్ణయించాల్సిన హక్కు మీడియాకు ఎవరు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. తన పై దుష్ప్రచారం చేసిన మీడియా సంస్థల పై పరువు నష్టం దావా వేస్తానని డీకే అరుణ తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**సికింద్రాబాద్- ప్రభాత సూర్యుడు:** సీఎం కేసీఆర్ పాలనలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ రూపురేఖలు మారాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న నాయకత్వంలో ప్రతి వార్డులోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఆ అభివృద్ధిని చూసి తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని లాస్యనందిత విన్నవించారు. ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గం 5 వార్డు పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో ఆమె పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మహాత్మాగాంధీ నగర్ బస్తీ, సంజీవయ్య నగర్, వీకర్ సెక్షన్, సెకండ్ లక్ష్మీనగర్, ఇంద్రపురి రైల్వే కాలనీలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా లాస్యనందితకు ఘనస్వాగతం లభించింది. జనం అడుగడుగునా మంగళ హారతులతో స్వాగతం పలికారు. బొట్టు పెట్టి మరీ ఆశీర్వందించారు. ప్రచారంలో ఎటు చూసినా గులాబీజెండాలే కనిపించాయి. గులాబీశ్రేణులు డప్పు దరువులతో ఆమెకు ఘనస్వాగతం పలికారు. కేసీఆర్ కు జై అంటూ నినాదాలతో సందడి చేశారు. గుర్తుల గుర్తుంచుకో కారును గుర్తుంచుకో అంటూ నినదించారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ సమైక్యపాలనలో అభివృద్ధికి నోచుకోని కంటోన్మెంట్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధికి కేరాఫ్ గా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక ద్రుష్టితో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైందన్నారు. మిగిలిన చిన్న చిన్న సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇంకా ఫెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు గులాబీపార్టీ సిద్ధంగా ఉందన్నారు. తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే కంటోన్మెంట్ ను రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని లాస్యనందిత స్పష్టం చేశారు. పాదయాత్ర సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ప్రత్యేకంగా మాట్లాడారు. అవ్వ, తాత అంటూ వృద్ధులతో మమేకమయ్యారు. నెలనెలా పెన్షన్ అందుతుందా అంటూ ఆరా తీశారు. లాస్యనందితకు బదులిస్తూ వృద్ధులు, యువత అంతా బీఆర్ఎస్ కు జై కొట్టారు. లాస్యనందితకు వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. జయహో కేసీఆర్ అని నినదించారు. లాస్యనందిత విజయం ఖాయమని వృద్ధులు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలంతా లాస్యనందిత వెన్నంటి ఉంటామని మాట ఇచ్చారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు పెద్దల నర్సింహ్మా యాదవ్, పార్టీ నేతలు గిరి, రావు, రాజు, రిచర్డ్ రాజు, బాలమ్మ, పద్మ, మాస్టర్‌తో పాటు యువ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల బరికి దూరంగా టీటీడీపీ



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** మరో నెలలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, ఇప్పటికే ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించాయి. ఈ మూడు పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. కాంగ్రెస్, బీజేపీ జాతీయ నేతలను రంగంలోకి దింపి యాత్రలు, బహిరంగ సభలు పెడుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే రాష్ట్ర ఏర్పాటు వరకు ప్రధాన పార్టీ అయిన టీడీపీకి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆదరణ తగ్గింది. టీడీపీ అగ్రనేతలు ఏపీకి షిఫ్ట్ కావడంతో... తెలంగాణలో టీడీపీని నడిపించే నేతలే కరువయ్యారు. టీడీపీలో ఉన్న నేతలు బీఆర్ఎస్, కాంగ్రెస్ కు జంప్ అవ్వడంతో...పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. తెలంగాణలో టీడీపీకి మాత్రం కొంత క్యాడర్ ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ లో టీడీపీకి పట్టున్న స్థానాలు లేకపోలేదు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో.. కీలక నిర్ణయాల్లో జాప్యం జరుగుతోంది. తెలంగాణ అసెంబ్లీ బరిలో టీడీపీ ఉంటుందా? తప్పుకుంటుందా? అనే చర్చ మొదలైంది.తెలంగాణలో ఎన్నికల పోటీ నుంచి టీడీపీ తప్పుకుందని, ప్రస్తుతం పరిస్థితుల దృష్ట్యా పోటీ చేయడం లేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారని ఓ వార్త హల్ చల్ చేస్తుంది. మంగళవారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అయింది. దీనిపై టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేయకూడదని టీడీపీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. సోషల్ మీడియాలో టీడీపీపై విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు కావాలనే కుట్ర పూరితంగా టీడీపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కాసాని ప్రకటించారు. ఇప్పటికే 75 మంది అభ్యర్థుల జాబితాను సిద్ధం చేశామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు జైల్లో ఉన్న కారణంగా అభ్యర్థుల ప్రకటనపై ఆలస్యం అవుతోందన్నారు. చంద్ర బాబుతో మరోసారి కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్ తర్వాత అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారని తెలుస్తోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తులో ఉండడంతో... బీజేపీని కూడా కలుపుకుని ఈ మూడు పార్టీలు తెలంగాణ ఎన్నికల బరిలో నిలుస్తాయని ప్రచారం జరుగుతోంది. ఇటీవల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్ చర్చలు జరిపారు. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన నేతలు పవన్ పై ఒత్తిడి చేస్తున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో జనసేన బరిలో నిలిచి అవకాశం ఉంది. అయితే పొత్తులపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు చంద్రబాబుతో ములాఖత్ తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని టీటీడీపీ చీఫ్ కాసాని జ్ఞానేశ్వర్ భావిస్తున్నారు. పోటీలో ఉండాలని టీటీడీపీ నేతలు నిర్ణయించారు. చంద్రబాబు నిర్ణయం తర్వాత అభ్యర్థుల ప్రకటన ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## పెట్టుబడి సాయం అందకుండా కాంగ్రెస్ కుట్ర

**కమాన్ పూర్ - ప్రభాత సూర్యుడు**

కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని బీ. ఆర్. ఎస్ పార్టీ కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయినంక కొత్త పథకాలు అమలు చేయరాదు, పాత పథకాలు అమలు కొనసాగించావచ్చునేనే విషయం అందరికి తెల్సిందే. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్యారావ్ ఠాక్రె మాత్రం ఈ ప్రాథమిక విషయం తెలిసీ తెలంగాణ రాష్ట్రంలో అమలావుతున్న పథకాలను నిలిపి వేయాలని ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందాన్నారు. రైతులకు యాసింగి లో పెట్టుబడి సాయం అందించే రైతు బందు పథకాన్ని, దళితుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న దళిత బందు పథకాన్ని నిలిపి వేయాలంటూ ఎన్నికల కమిషన్ కు లేఖ రాసి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా కాంగ్రెస్ కుట్ర పూరీతంగా వ్యవహారిస్తుందని ఆరోపించారు. ఈ పథకాలతో పాటు నిరంతర విద్యుత్ ను నిలిపి వేయమంటారా?, ఎస్సారెస్పి నీటి విడుదల చేయద్దంటారా? అని ప్రశ్నించారు. అమలావుతున్న పథకాలను అడ్డుకుంటే నష్టం ఎవ్వరికి ప్రజలకు కాదా? అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం రాజకీయ పార్టీలు పాటుపడాలి కానీ ప్రజలకు అందే పథకాలను అడ్డుకునేలా వ్యవహారించడం సరైన పద్దతి కాదాన్నారు. పథకాలను రద్దు చేయమనే కాంగ్రెస్ ప్రజలకు పథకాలను ఎలా అందిస్తదో ప్రజలు ఆలోచించాంచాలన్నారు. కాంగ్రెస్ వ్యవహారిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజల పై కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ అని తేటతెల్లామైందన్నారు. బీ. ఆర్. ఎస్ పార్టీ అధికారం కోసం కాకుండ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం పాటు పడే పార్టీ అన్నారు. గతంలో ఎన్నికల మేనిపెస్టో లో పెట్టని అనేక పథకాలకు రూప కల్పన చేసి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే. సి. ఆర్ దేనాన్నారు. బీ. ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టో చూసి కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు గురైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పెంచికల్ పేట్ సర్పంచ్ కొండ వెంకటేష్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, ఉప సర్పంచులు బొజ్జ రాజసాగర్, జాబు సతీశ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, దామెర సంపత్, మేడగాని విజయ్ గౌడ్, తోట వీరయ్య, వెంగలి రాజయ్య, ఎలబోయిన రాంమూర్తి, కమ్మగోని అనిల్, మెరుగు కుమార్, అవునూరి కిరణ్, జాబు శ్రీనివాస్, గడ్డం ప్రకాష్, ఐట్ల పవన్ కళ్యాణ్, ఆకుల బాపు, చిప్పకుర్తి శివలింగం, పోట్ల శంకర్, సవాయి శంకర్, పోతుల శివ, జంగపల్లి అనిల్, చెన్నోజు చంద్రశేఖర్, కొండ రమేష్, మల్యాల తిరుపతి, దాసరి శాంతికుమార్, ధీకొండ పెద్ద కొమురయ్య, ఉండుంటి శేఖర్, శ్రవణ్, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215